ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
గురువారం 25, జూన్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

# 99 రోజుల కార్యక్రమం విజయాలను ఆకర్షణీయమైన పుస్తకంగా రూపొందించాలి

పెద్దపల్లి ప్రతినిధి, జూన్-24 ప్రజా జ్యోతి;ప్రతి శాఖ భవిష్యత్ కార్యాచరణను స్పష్టంగా నిర్దేశించుకుని, 99 రోజుల కార్యక్రమం ద్వారా సాధించిన విజయాలను ఆకర్షణ ీయమైన పుస్తకంగా రూపొంది ంచాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధి కారులను ఆదేశించారు.బుధవారం





## అర్హులకు ఓటు హక్కు కల్పించడమే

# ఎస్ఐఆర్ లక్ష్యం

- బీఎల్ఏలకు రాజకీయ పార్టీలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి
- ప్రతి ఓటర్ ఎన్యూమరేషన్ ఫారాలు,
ప్రస్తుత పాస్ పోర్టు సైజ్ ఫొటో కూడా బీఎల్ఓలకు అందించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ -24 (ప్రజాజ్యోతి) జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 25 వ తేదీ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 549 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 55 మంది బీఎల్ఓ సూపర్ వైజర్లు, 549 మంది బీఎల్ ఓ లు ఉన్నారని వెల్లడి ంచారు.జిల్లాలో 4,75,694 మంది ఓటర్లు ఉండగా, 2,28,579 మంది పురుషులు, 2,47,072 మహిళలు, 43 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారని వెల్లడించారు. వీరిలో 4,04,414 మంది మ్యాపింగ్ పూర్తి అయిందని, ఇంకా 71,280 మంది

## ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ పట్టాలపై కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -24 ప్రజా జ్యోతి; ప్రభుత్వ భూముల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ పట్టాలు, భూ అక్రమాలపై ప్రత్యేక దృష్టిసారించి కఠిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని పోతారం, మైదంబండ గ్రామాల్లో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాలపై సమగ్ర విచారణ నిర్వహించినట్లు

## గంగమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



వేములవాడ,జూన్,24:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలో బుధవారం శ్రీ గంగాదేవి, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మూలవాగులోని గంగమ్మ తల్లి ఆలయ ఆవరణలో అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై గంగాదేవి

## దేశంలోనే తొలి 'స్మార్ట్ విలేజ్ సెంటర్' బీర్ పూర్ లో ప్రారంభం

- పాక్స్ ద్వారా కేంద్రాల ఏర్పాటులో దేశంలోనే తెలంగాణ ప్రథమం
- నాబార్డ్ రూ.33.52 లక్షల గ్రాంట్‌తో సరికొత్త సాంకేతిక హబ్
- వర్చువల్‌గా ప్రారంభించిన నాబార్డ్ చైర్మన్ షాజీ కె.వి, కేంద్ర ప్రభుత్వ సలహాదారు డా. అజయ్ కుమార్ సూద్



# 99 రోజుల కార్యక్రమం విజయాలను ఆకర్షణీయమైన పుస్తకంగా రూపొందించాలి

**... రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార**

**..ప్రజల వినతులు, పరిష్కరించిన సమస్యలు, పెండింగ్ అంశాలను డాక్యుమెంట్ చేయాలి**

**...జిల్లా విజయగాథలు, వినూత్న కార్యక్రమాలు ప్రత్యేకంగా నమోదు చేయాలి**

**...గ్రామాల్లో తాగునీరు, అంగన్‌వాడీ భవనాలు, రహదారుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలి**

**..99 రోజుల కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రెవెన్యూ శాఖ కార్యదర్శి**



పెద్దపల్లి ప్రతినిధి, జూన్-24 ప్రజా జ్యోతి;ప్రతి శాఖ భవిష్యత్ కార్యాచరణను స్పష్టంగా నిర్దేశించుకుని, 99 రోజుల కార్యక్రమం ద్వారా సాధించిన విజయాలను ఆకర్షణీయమైన పుస్తకంగా రూపొందించాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పెద్దపల్లి జిల్లాలో 99 రోజుల కార్యక్రమం అమలుపై రెవెన్యూ శాఖ కార్యదర్శి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణశ్రీ, అదనపు కలెక్టర్( రెవిన్యూ) కొప్పుల వెంకట్ రెడ్డి లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశ ప్రారంభంలో జిల్లా కలెక్టర్ వివిధ శాఖలు చేపట్టిన కార్యక్రమాలను వివరించగా, అనంతరం శాఖల వారీగా అధికారులు తమ పురోగతి నివేదికలను సమర్పించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, జిల్లా స్థాయిలో కార్యక్రమాల పురోగతిని పరిశీలించేందుకు జిల్లా ఇన్‌చార్జీలను నియమించినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో అమలైన కార్యక్రమాలు, విజయాలు, వినూత్న చర్యలు, ఇతర జిల్లాలు అనుసరించదగిన ఉత్తమ విధానాలను పొందుపరుస్తూ ప్రత్యేక పుస్తకాన్ని రూపొందించాలని సూచించారు. ప్రతి శాఖ 99 రోజుల కార్యక్రమంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు, సాధించిన ఫలితాలు, పెండింగ్ అంశాలు, చేపట్టిన పనులు, ప్రస్తుత స్థితి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై సంక్షిప్త నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, పరిష్కరించిన సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా నమోదు చేయాలని సూచించారు. శాఖలు చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, ప్రత్యేక ప్రచారాలు, ప్రజలకు ఉపయోగపడిన చర్యలను ప్రత్యేకంగా హైలైట్ చేయాలని తెలిపారు. వివిధ పత్రికల్లో ప్రచురితమైన వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియా కథనాలు, వార్తా క్లిప్పింగ్స్‌ను కూడా భద్రపంచాలని సూచించారు. జిల్లా స్థాయి పుస్తకం సంక్షిప్తంగా, ఆకర్షణీయంగా ఉండాలని, ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారాలను అందులో పొందుపరచాలని తెలిపారు. ఇతర జిల్లాలు అనుసరించగలిగే కార్యక్రమాలను ప్రత్యేకంగా హైలైట్ చేయాలని సూచించారు. 99 రోజుల కార్యక్రమం ద్వారా పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, తాగునీటి సమస్యలు, వృద్ధాప్య పింఛన్లు, గ్రామీణ రహదారులు, మరమ్మతుల వంటి అంశాలు అధికారుల దృష్టికి వచ్చాయని, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మార్చి 2026 నుండి జూన్ 12 వరకు జిల్లాలో 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినట్లు తెలిపారు. విద్యాశాఖలో సీఎచ్ఎం స్కూల్ విజిట్స్‌లో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని, ఈ విధానాన్ని ఇతర జిల్లాలు అనుసరించాలని సూచించినట్లు తెలిపారు. విద్యార్థుల ఇంగ్లీష్‌లో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు, తెలుగులో ఐదో ర్యాంకు, గణితంలో ఐదో ర్యాం కు సాధించినట్లు పేర్కొన్నారు. 340 సమ్మర్ క్యాంపుల ద్వారా 3,500 మంది విద్యార్థులు లబ్ధి పొందారని తెలిపారు. పోషణ రంగంలో తీవ్రమైన పోషకాహార లోపం (సాంవీ) శాతాన్ని 15.6 నుంచి 0.74 శాతానికి తగ్గించామని, అంగన్‌వాడీ పిల్లల్లో స్టంటింగ్ శాతాన్ని 27.5 నుంచి 20.55 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. 706 అంగన్‌వాడీ కేంద్రాలను శుభ్రపరచడంతో పాటు 678 మంది అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేశామని, 24,779 మంది విద్యార్థులకు యూనిఫాంలు అందించామని తెలిపారు. 706 కేంద్రాల్లో గ్యాస్ స్టౌలు, 200 మరుగుదొడ్లు, 50 తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యాసంగి-2026లో 62,602 మంది రైతుల నుంచి 4,46,066 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 1,057 కోట్ల చెల్లింపులు చేసినట్లు తెలిపారు. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-1 కాలువల డీసిల్టింగ్‌తో చివరి ఆయకట్టు వరకు నీరు అందించినట్లు పేర్కొన్నారు. డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా 40,300 నీటి కనెక్షన్లను డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు. ఎస్సీ సంక్షేమ శాఖ విద్యార్థిని శార్వ్య రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం సాధించినట్లు వెల్లడించారు. ల్లాలో 263 గ్రామ సభలు నిర్వహించగా, 1,225 ప్రభుత్వ సంస్థలు, 850 కిలోమీటర్ల రహదారులు, 385 కిలోమీటర్ల డ్రైన్లను శుభ్రపరిచినట్లు తెలిపారు. 60 ఆహార భద్రత తనిఖీలు నిర్వహించి 9 కేసులు నమోదు చేసినట్లు, అన్ని పీహెచ్‌సీల పరిధిలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. అలైవ్-అరైవ్ కార్యక్రమంలో భాగంగా 359 అవగాహన కార్యక్రమాలు, 45 యాంటీ డ్రగ్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. బాల్య వివాహాల నివారణపై 610 అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. వెల్ఫేర్ వీక్ సందర్భంగా మైనారిటీ శాఖ ద్వారా 300 కుట్టు మిషన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉల్లాస్ పథకం కింద 59,941 మంది మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దగా, 32,912 మంది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. 573 కొత్త స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 9,233 స్వయం సహాయక సంఘాలకు రూ. 493.15 కోట్ల బ్యాంకు లింకేజీ అందించామని, మహిళా సాధికారతలో భాగంగా 16 బస్సులను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందజేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చినట్లు తెలిపారు. ఈ బస్సుల ద్వారా మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయం సమకూరుతోందని పేర్కొన్నారు. 29,471 కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు, మహాలక్ష్మి పథకం కింద 1,18,953 కుటుంబాలకు రూ. 500కే 4,73,691 గ్యాస్ సిలిండర్లు అందించినట్లు తెలిపారు. నాబార్డ్ ద్వారా 1,500 మెట్రిక్ టన్నుల గిడ్డంగి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. మే 6న నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 79 కంపెనీలు పాల్గొనగా, 3,515 మంది యువత హాజరై 933 మంది ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. రూ. 523.31 కోట్ల పెట్టుబడులు జిల్లాకు ఆకర్షించి 438 ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. మే 18 నుంచి 23 వరకు 255 మంది విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించినట్లు తెలిపారు. 21 ఐఎంఎస్ భవనాలకు శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణశ్రీ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అన్ని డ్రైన్లను శుభ్రపరిచినట్లు, నీటి కనెక్షన్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు, పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేసినట్లు వివరించారు. వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను విస్తృతంగా చేపట్టడం ద్వారా రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## శ్రీరామ డాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



గంభీరావుపేట జూన్ 24 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజు నశ్రీరామ ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీరామ యూనియన్ అధ్యక్షు లుగాగం ద్యాడపు శంకరయ్య, ఉపాధ్యక్షుడు మరవేని మహే ష్,కోశా ధికారిమాడుగుల మపే ాష్, సెక్రటరీనరాని వినిత్,ప్రధాన కార్యదర్శులుగా టేకుమల్లా నరేష్,'మరియు ఈరవేని సత్యం,సలహాదారులుగాగంద్యాడపు రాజు, గ్యార దేవరాజులను యూనియన్ సభ్యులు కలసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## డిజిటల్ విద్యార్థులకు ఏఐ, డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణ



గంభీరావుపేట జూన్ 24 (ప్రజా జ్యోతి); ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేటలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన నోడల్ ఆఫీసర్లు డాక్టర్ జె శ్రవణ్ కుమార్, డాక్టర్ ఎన్. అదివిష్ణు, కె మహేష్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నా అన్న అక్క మెంటర్షిప్ టీచింగ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంలో భాగంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఇది చాలా చక్కని కార్యక్రమం అని, అధ్యాపకులు ఇచ్చేటువంటి ట్రైనింగ్ ను సద్వినియోగం చేసుకొని మీకు కేటాయించబడినటువంటి స్కూలుకు వెళ్లి 30 క్లాసెస్ను కంప్లీట్ చేసుకుని రెండు క్రెడిట్స్ ను పొందాలని కోరారు. ఈ మెంటర్ షిప్ లో భాగంగా విద్యార్థులు భవిష్యత్తు అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. కళాశాల నోడల్ ఆఫీసర్లు విద్యార్థులతోని తెలంగాణా కోడ్ మిత్ర పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించి ఇంటర్న్‌షిప్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు పాక ధర్మపురి వి వాణి, డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్ శ్రీనివాస్,సుచరణ్,కృష్ణ ప్రసాద్,శంకర్ దీపిక భార్గవి పాల్గొన్నారు.

## గోండుగూడెంలో 'ఇందిరమ్మ' ఇళ్ల గృహప్రవేశాలు



బీర్‌పూర్, జూన్ 24 (ప్రజా జ్యోతి):ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు బీర్ పూర్ మండలం గోండుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన లబ్ధిదారులు మండటి అరుణ – సాగర్ మరియు చిక్రం మానుకుల ఇళ్ల గృహ ప్రవేశ మహోత్సవానికి గ్రామ సర్పంచ్ పురుక దీపకల్పన – రాంచందర్ హాజరై, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమ ంలో ఉప సర్పంచ్ పెంద్రం సీతారాం, గ్రామ పటేల్ పెంద్రం జలపతి, అర్క బీము, ఆదివాసి నాయకులు చిక్రం భీమ్రావు, తోడసం రాజు, తోడసం చంద్రశేఖర్, నాయకులు చుంచు నరేందర్, మల్లేశం, మండాటి రాంబాబు, చిక్రం శ్రీనివాస్, వార్డ్ మెంబర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ల

## నెల నెలా జీతంలా ఆదాయం పొందండి..

### .. ఆయిల్‌పామ్ సాగు చేపట్టండి

### ..జిల్లా ఉద్యాన శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ పిలుపు



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 24 ప్రజా జ్యోతి;** రైతులు సాంప్రదాయ పంటలతో పాటు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే ఆయిల్‌పామ్ సాగును విస్తృతంగా చేపట్టాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు. ఆయిల్‌పామ్ ఒక వాణిజ్య పంటగా రైతులకు నెల నెలా జీతం మాదిరిగా నిరంతర ఆదాయాన్ని అందించే విశిష్టత కలిగి ఉందని ఆయన తెలిపారు. ఆయిల్‌పామ్ తోటలను ఏర్పాటు చేసిన అనంతరం సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఆ తర్వాత ప్రతి నెలా తాజా పండ్ల గుత్తులు (ఎఫ్‌ఎఫ్‌బీలు) కోతకు రావడంతో రైతులకు నిరంతర ఆదాయం లభిస్తుందని వివరించారు. మార్కెట్ ధరల హెచ్చుతగ్గుల ప్రభావం తక్కువగా ఉండటంతో పాటు ప్రభుత్వం, ఆయిల్‌పామ్ కంపెనీల సహకారంతో పంటకు భరోసా ఉంటుందని చెప్పారు. ఇటీవల నిర్వహించిన ఆయిల్‌పామ్ శిక్షణ కార్యక్రమాల్లో రైతులకు మొక్కల నాటకం, ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ, పురుగులు--వ్యాధుల నివారణ, కోత అనంతర నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే కూరగాయల సాగు, పంటల వైవిధ్యీకరణ ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలపై కూడా రైతులకు సూచనలు అందించినట్లు పేర్కొన్నారు. రైతులు ఆయిల్‌పామ్ సాగును స్వీకరించి దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని పొందాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ కోరారు.

# అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ శిక్షణకు ఎస్సీ లా పట్టభద్రుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**– జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -24 ప్రజా జ్యోతి;** అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్‌లో మూడు సంవత్సరాల శిక్షణ పొందుటకు గాను 2026-27 సంవత్సరానికి షెడ్యూల్డ్ కులాలకు చెందిన అర్హత కలిగిన లా పట్టభద్రుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులు జూన్ 20, 2026 నుండి జూలై 31, 2026 వరకు ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్‌లో మూడు సంవత్సరాల శిక్షణకు ఎంపికైన లా పట్టభద్రులకు నెలకు రూ. 3,000 స్టైఫండ్‌తో పాటు పుస్తకాలు, ఫర్నిచర్ కొనుగోలుకు రూ. 50,000 ఆర్థిక సహాయం ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. అభ్యర్థుల వార్షిక కుటుంబ ఆదాయం రూ. 2 లక్షలకు మించరాదని, షెడ్యూల్డ్ కులానికి చెందిన వారై ఉండాలని, లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, లా గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్, బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా జతపరచాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ జూన్ 20, 2026 నుండి ప్రారంభమై జూలై 31, 2026తో ముగుస్తుందని, అభ్యర్థుల ఎంపిక ఆగస్టు 10, 2026న నిర్వహించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, కలెక్టర్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, గది నెం. 232, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం పెద్దపల్లి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ పట్టాలపై కఠిన చర్యలు

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -24 ప్రజా జ్యోతి;** ప్రభుత్వ భూముల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ పట్టాలు, భూ అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని పోతారం, మైదంబండ గ్రామాల్లో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాలపై సమగ్ర విచారణ నిర్వహించినట్లు తెలిపారు. విచారణలో భాగంగా రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి పరిశీలన, సంబంధిత అధికారుల నివేదికలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించగా పోతారం గ్రామంలోని సర్వే నెం. 59లో 19 ఎకరాలు 01 గుంటల భూమి, మైదంబండ గ్రామంలోని సర్వే నెం. 113లో 11 ఎకరాలు 02 గుంటల భూమి ప్రభుత్వ భూములుగా నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. సంబంధిత వ్యక్తులు సదరు భూములను ఎప్పుడూ సాగు చేయలేదని, భూములు వారి భౌతిక స్వాధీనంలో కూడా లేవని విచారణలో తేలిన నేపథ్యంలో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాలను రద్దు చేసినట్లు తెలిపారు. తదనుగుణంగా సంబంధిత భూములను తిరిగి ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకుని నోషనల్ ఖాతాలో నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే ఆక్రమణల తొలగింపు ప్రక్రియను పూర్తి చేసి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న వ్యక్తులపై, ప్రభుత్వ భూములపై అక్రమ హక్కులు పొందేందుకు సహకరించిన మిషన్ భగీరథ మంథని సబ్ డివిజన్ హెల్పర్ గుజ్జుల శ్రీధర్ , మంథని ముత్తారం ఎంపిడిఓ కార్యాలయ డేటా ఎంట్రీ ఆపరేటర్ పాదాల సతీష్, ముత్తారం నరేగా ఫీల్డ్ అసిస్టెంట్ ధూమల శ్రవణ్ వారిపై, అలాగే ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# డీసీహెచ్‌ఎస్ డాక్టర్ శ్రీధర్‌కు ఘన సన్మానం

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 24 ప్రజా జ్యోతి;**



పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల డీసీహెచ్‌ఎస్ (డీసీహెచ్‌ఎస్) డా. శ్రీధర్ బదిలీ రద్దు చేసి యథావిధిగా పెద్దపల్లిలోనే కొనసాగించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీ జేఏసీ (బీసీ జేఏసీ) జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్ ఆధ్వర్యంలో డా. శ్రీధర్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ డా. శ్రీధర్ బదిలీ రద్దు కావడం పెద్దపల్లి జిల్లా ప్రజల విజయమని అన్నారు. ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తోందని చెప్పారు. “వైద్యో నారాయణో హరి” అనే సామెతను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నిజం చేస్తున్నారని కొనియాడారు. డా. శ్రీధర్ నాయకత్వంలో ఆసుపత్రిలో సానిటేషన్, పరిపాలన, సమయపాలన, నాణ్యమైన వైద్య సేవలు మెరుగుపడ్డాయని తెలిపారు. అంతేకాకుండా పెద్దపెద్ద శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఆసుపత్రికి నాలుగు ప్రతిష్ఠాత్మక అవార్డులు కూడా లభించాయని వెల్లడించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్రంలోని ఇతర జిల్లా ఆసుపత్రులకు ఆదర్శంగా నిలిపిన ఘనత డా. శ్రీధర్‌కే దక్కుతుందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోమటిపల్లి సదానందం, తిరుమలేష్, దిలీప్, కనుకుంట్ల సదానందం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జా ఆరోపణలు అవాస్తవం.. ఆధారాలుంటే నిరూపించాలి:

## – జిన్న శ్రీనివాస్ రెడ్డి

**సుల్తానాబాద్, జూన్ 24: (ప్రజా జ్యోతి)** తనపై వస్తున్న భూ కబ్జా ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, వాస్తవాలు ఉంటే ఆధారాలతో నిరూపించాలని ప్రముఖ కాంట్రాక్టర్ జిన్న శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం సుల్తానాబాద్‌లోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కనుకుల గ్రామ శివారులోని సర్వే నంబర్ 221/2లో ఉన్న భూమిని తాను చట్టబద్ధంగా ఇతర వ్యక్తుల నుంచి కొనుగోలు చేశానని, అది ప్రభుత్వ భూమి కాదని స్పష్టం చేశారు. కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం తనపై కక్షపూరితంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. భూ కబ్జాలకు పాల్పడాల్సిన అవసరం తనకు లేదని, ఎలాంటి ఆధారాలున్నా ప్రజల ముందుంచి నిరూపించాలని అన్నారు. గత 30 సంవత్సరాలుగా కాంట్రాక్టు, వ్యాపార రంగాల్లో కొనసాగుతూ ప్రజలకు సేవలందిస్తున్నానని తెలిపారు. ప్రజల అవసరాల కోసం అనేక సందర్భాల్లో భూములు సైతం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తొగర్రాయి గ్రామంలో నిర్వహిస్తున్న క్రషర్ వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయనే అభ్యంతరాలు రావడంతో మరో ప్రాంతంలో



భూమి కొనుగోలు చేసి క్రషర్‌ను తరలించినట్లు చెప్పారు. తనపై భూ కబ్జా ఆరోపణలు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఏ అధికారి తనను ప్రశ్నించలేదని, ప్రభుత్వ రికార్డులు, అధికారుల అనుమతులు, రిజిస్ట్రేషన్ పత్రాల ఆధారంగానే భూమిని కొనుగోలు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, నూతన పట్టాదారు పాసుపుస్తకాలను విలేకరులకు చూపించారు. తాను కొనుగోలు చేసిన భూమికి తన భార్య శ్రీలత పేరిట పట్టాదారు పాసుపుస్తకాలు జారీ అయ్యాయని తెలిపారు. ఎవరికి హాని చేయని వ్యక్తినని, సేవాభావంతో సమాజంలో ముందుకు సాగుతున్నానని పేర్కొంటూ ప్రజలు వాస్తవాలను గుర్తించాలని జిన్న శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో లెడ్‌పై అవగాహన సదస్సు




**కొత్తపల్లి ,జూన్ 24 ( ప్రజాజ్యోతి )**విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా వారు సంపూర్ణ ఆరోగ్యంతో తమ లక్ష్యాలను చేరుకోగలరని కరీంనగర్ అదనపు కలెక్టర్ పోతరాజు హరి ప్రసాద్, ఐఏఎస్ అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో లెడ్ (సీసం) విష ప్రభావాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి (ఎఫ్ఏసీ) ఎన్. ప్రశాంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మానవ శరీరంలో ముఖ్యంగా పిల్లలలో సీసం (లెడ్) అధికంగా పేరుకుపోవడాన్ని లెడ్ పాయిజనింగ్ అంటారని తెలిపారు. దీని ప్రభావంతో మెదడు, కాలేయం, మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం ఉందనారు. కలుషితమైన గాలి, పాత పెయింట్లు, నీరు, ఆహారం ద్వారా సీసం శరీరంలోకి ప్రవేశించే అవకాశం ఉందని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా చిన్నారులు లెడ్ పాయిజనింగ్ బారిన పడుతున్నారని, దీనిపై తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసం ఒక ప్రమాదకరమైన విష పదార్థమని, దీని ప్రభావాన్ని తగ్గించేందుకు వైద్యుల సలహాలు తీసుకోవాలని సూచించారు. శరీరంలో సీసం అధికమైతే వివిధ అవయవాలు, శరీర వ్యవస్థలు దెబ్బతింటాయని, ప్రతి ఒక్కరూ రక్తంలో సీసం స్థాయిలను పరీక్షించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకుని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పలువురు ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీరామ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహణ




**ఇల్లంతకుంట,జూన్24(ప్రజజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరామ హాస్పిటల్ ఆధ్వర్యంలో,డాక్టర్ జగన్ మోహన్ రావు సహకారంతో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి నోటి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. దంత వైద్యులు డాక్టర్ స్నేహ,డాక్టర్ ఆకాంక్ష,డాక్టర్ ప్రియాంక విద్యార్థులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా .ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత మాట్లాడుతూ విద్యార్థుల్లో దంత ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు సహకరిస్తున్న శ్రీరామ హాస్పిటల్ వైద్య బృందానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ మండల కేంద్రంలోని శ్రీరామ హాస్పిటల్‌లో ప్రతిరోజూ దంత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. దంత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నిపుణుల సేవలు పొందవచ్చన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో దంత వైద్యులు ప్రతిరోజూ అందుబాటులో ఉండి చికిత్సలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ చంద్ర, ప్రదీప్ రెడ్డి,డెంటల్ అసిస్టెంట్ లత,విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య కల్పించాలి:

## కలెక్టర్‌కు బీసీ సంక్షేమ సంఘాల వినతి



**కరీంనగర్ టౌన్,జూన్ 24 (ప్రజాజ్యోతి )** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో ఉచిత విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ అనుబంధ సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకుడు దొగ్గలి శ్రీధర్, బీసీ యువజన సంఘం నాయకులు మాదాసు, సంజీవ్, బీసీ విద్యార్థి సంఘం నాయకుడు కుటుంబ ఆదర్శ్ మాట్లాడుతూ, జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వం పూర్తి ఫీజు రాయితీ కల్పించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ప్రైవేట్ పాఠశాలలు వాటిని సక్రమంగా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు పూర్తి ఫీజు మాఫీ సాధ్యం కాదని, కేవలం 10 నుంచి 20 శాతం వంకు మాత్రమే రాయితీ ఇస్తామని చెబుతున్నాయని పేర్కొన్నా రు .సమాజానికి సేవలందించే జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందని, వారి పిల్లలకు పూర్తి ఉచిత విద్య అందేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**వేములవాడ,జూన్,24:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలో బుధవారం శ్రీ గంగాదేవి, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మూలవాగులోని గంగమ్మ తల్లి ఆలయ ఆవరణలో అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై గంగాదేవి అమ్మవారికి, రాజరాజేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో విప్ ఆది శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం విప్ మాట్లాడుతూగంగాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వేములవాడ రాజన్న క్షేత్ర మహిమ దేశవ్యాప్తంగా మరింత విస్తరించాలని, భక్తులందరికీ స్వామివారి కృప ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారుదివ్య కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన కళ్యాణ మహోత్సవం ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక



వాతావరణాన్ని నెలకొల్పింది. భక్తులు స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారుకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, గంగపుత్ర సంఘం ప్రతినిధులు పంపరి శంకర్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో వర్షాల కోసం 'కప్ప తల్లి' ఆట

### ఘనంగా నిర్వహించిన కౌన్సిలర్ బోల్గం నాగరాజు, గ్రామస్తులు



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ 24 (ప్రజాజ్యోతి)** జిల్లాలో తీవ్ర వర్షభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, వరుణ దేవుని కృప కోసం సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు, చిన్నబోనాల భూపత్‌నగర్ ముష్టిపల్లిలో గ్రామస్థులు సాంప్రదాయబద్ధంగా 'కప్ప తల్లి' ఆటను నిర్వహించారు. ? ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ వైష్ణవి నాగరాజు, గ్రామ పెద్దలు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూర్వీకుల నమ్మకాల ప్రకారం.. వర్షాలు పడక రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ ఆటను ఆడటం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా గ్రామంలోని దేవతల ఆశీస్సులు తీసుకుంటూ, గ్రామ పెద్దలు, కుల సంఘాల నాయకులు, యువకులు అందరూ కలిసి ఈ వేడుకను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ కౌన్సిలర్ బొల్గం వైష్ణవి నాగరాజు గౌడ మాట్లాడుతూ స్థానికులు, వరుణ దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, తద్వారా రైతులు పంటలు బాగా పండించి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సాంప్రదాయ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఏనుగందుల లింగం గౌడ్ కుటుంబానికి ఎమ్మెల్సీ ఎల్. రమణ పరామర్శ





**రాయికల్, జూన్ 24 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ నాయకుడు ఏనుగందుల లింగం గౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎల్. రమణ బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎల్. రమణ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్ , వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, రాయికల్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్, కౌన్సిలర్లు కోరుకంటి రాము, తోట హరీష్, నాయకులు మర్రిపెల్లి నారాయణ గౌడ్, కొయ్యడి మహిపాల్, రుక్కు భాయ్, వొళ్ళాల గంగాధర్, స్వామిరెడ్డి, పులి మల్లేశం గౌడ్ మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులకు ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యం

- బీఎల్ఏలకు రాజకీయ పార్టీలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి
- ప్రతి ఓటర్ ఎన్యూమరేషన్ ఫారాలు, ప్రస్తుత పాస్ పోర్టు సైజ్ ఫోటో కూడా బీఎల్ఓలకు అందించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ -24 (ప్రజాజ్యోతి)** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 25 వ తేదీ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 549 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 55 మంది బీఎల్ఓ సూపర్ వైజర్లు, 549 మంది బీఎల్ ఓ లు ఉన్నారని వెల్లడించారు. జిల్లాలో 4,75,694 మంది ఓటర్లు ఉండగా, 2,28,579 మంది పురుషులు, 2,47,072 మహిళలు, 43 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారని వెల్లడించారు. వీరిలో 4,04,414 మంది మ్యాపింగ్ పూర్తి అయిందని, ఇంకా 71,280 మంది ఇంకా మ్యాపింగ్ చేయాల్సి ఉందని తెలిపారు. ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ల అందరికీ బీఎల్ఓలు ఈ నెల 25 వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు ఇంటింటికీ వచ్చి ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తారని పేర్కొన్నారు. బీఎల్‌వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని, అలాగే ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తప్పనిసరిగా జూలై 31వ తేదీలోగా అందజేసి.. రసీదు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన బీఎల్‌వో ఎవరో ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫారాలు నింపడంలో సహాయం అందించాలని ఆదేశించారు. ఫారాలతో పాటు ఎలాంటి గుర్తింపు కార్డుల జిరాక్స్ పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని, గుర్తింపు కార్డు వివరాలు బీ ఎల్ ఓ లకు ఇవ్వాలని సూచించారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ 31వ తేదీ జూలై రోజున పబ్లిష్ అవుతుందని తెలిపారు. ప్రతి ఓటరు తన పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని, అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 30వ తేదిలోగా సమర్పించాలని సూచించారు. డ్రాఫ్ట్ జాబితా విడుదలైన తర్వాత మ్యాపింగ్ సరిగా కాకపోతే ఎన్నికల అధికారులు సంబంధిత వారికి నోటీసులు జారీ చేస్తారని తెలిపారు. ఆ సమయంలో భారత పౌరసత్వ నిబంధనల ప్రకారం పుట్టిన సంవత్సరాన్ని ఆధారంగా తీసుకుని అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. సెప్టెంబర్ 28, 2026 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి, అక్టోబర్ 1, 2026న తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. అక్టోబర్ 1, 2026ను ప్రమాణిక తేదీగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇల్లు తాళం వేసి ఉంటే బీఎల్‌వోలు మూడు సార్లు సందర్శిస్తారని చెప్పారు. ఓటర్లు జశీవతీ.వఙఱ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని పూరించవచ్చని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేకపోతే ఫారం-6 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్‌ఏలను నియమించి.. వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని పేర్కొన్నారుదేశంలో అర్హులైన ఓటరు ఒకే చోట ఓటు హక్కు కలిగి ఉండాలనేది ఎన్నికల సంఘం లక్ష్యమని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి ఒక చోట కాకుండా ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం నేరమని తెలిపారు. ఇంటింటి సర్వే సమయంలో బీఎల్‌వోలకు బీఎల్‌ఏలు సహకరించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, సరైన పత్రాలతో ఫారాలు నింపడంలో సహాయం చేయాలని సూచించారు. మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లాలోని ఓటర్లు అందరూ తమ వద్దకు వచ్చే బీ ఎల్ ఓ లకు సహకరించి. తమ వివరాలు, ఫారాలు అందించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెప్పాలి -- పర్యావరణ పరిరక్షణకు అందరూ ముందుకు రావాలి. డా. హర్షిణి పెనాల.




**జగిత్యాల, జూన్ 24,(ప్రజా జ్యోతి).** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడాలని జగిత్యాలలోని నేత్ర స్కిన్ హాస్పిటల్ వైద్య నిపుణులు డా. హర్షిణి పెనాల పిలుపునిచ్చారు. బుధవారం నేత్ర స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వైద్యులు, యాజమాన్యం, సిబ్బంది కలిసి "ప్లాస్టిక్ వాడకం వద్దు -- పర్యావరణం మనకు ముఖ్యం" అనే సందేశంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. హర్షిణి పెనాల మాట్లాడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాలు నేల, నీరు, గాలి కాలుష్యానికి ప్రధాన కారణమవుత న్నాయని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ సంచుల స్థానంలో వస్త్ర లేదా జూట్ బ్యాగులను ఉపయోగించాలని ప్రజలను కోరారు. చిన్న చిన్న మార్పులతో పెద్ద ఫలితాలను సాధించవచ్చని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం సంపత్ కుమార్, సుబాన్, వంశీతో పాటు సిబ్బంది అలేఖ్య, ప్రణీత, మనోజ్, నరేందర్ పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# దేశంలోనే తొలి 'స్మార్ట్ విలేజ్ సెంటర్' బీర్ పూర్ లో ప్రారంభం

- పాక్స్ ద్వారా కేంద్రాల ఏర్పాటులో దేశంలోనే తెలంగాణ ప్రథమం
- నాబార్డ్ రూ.33.52 లక్షల గ్రాంట్‌తో సరికొత్త సాంకేతిక హబ్
- వర్చువల్‌గా ప్రారంభించిన నాబార్డ్ చైర్మన్ షాజీ కె.వి, కేంద్ర ప్రభుత్వ సలహాదారు డా. అజయ్ కుమార్ సూద్




**బీర్‌పూర్, జూన్ 24 (ప్రజా జ్యోతి):** సాంకేతిక ఆధారిత గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడం, సహకార వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా నాబార్డ్ దేశంలోనే మొట్టమొదటి 'రూటాజ్ స్మార్ట్ విలేజ్ సెంటర్' ను జగిత్యాల జిల్లా బీర్ పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో బుధవారం ఘనంగా ప్రారంభించింది. భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయంతో కలిసి చేపట్టిన ఈ జాతీయ స్థాయి ప్రాజెక్టును నాబార్డ్ చైర్మన్ శాజీ కె.వి, కేంద్ర ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు డా. అజయ్‌కుమార్ సూద్, నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గోవర్ధన్ సింగ్ రావత్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. పాక్స్ ద్వారా ఈ వినూత్న కేంద్రాన్ని ప్రారంభించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే సరికొత్త రికార్డు సృష్టించింది.

**మూడేళ్ల ప్రాజెక్టు.. 7 గ్రామాలకు లబ్ధి**

నాబార్డ్ గ్రామ్య వికాస్ నిధి కింద రూ.33.52 లక్షల గ్రాంట్ సహాయంతో మూడేళ్ల కాలానికి (2026--2029) ఈ కేంద్రం పనిచేయనుంది. హైదరాబాద్‌కు చెందిన కార్నెల్ సాత్‌గురు ఫౌండేషన్ సాంకేతిక భాగస్వామ్యంతో అమలు చేస్తున్న ఈ ప్రాజెక్టు ద్వారా బీర్ పూర్ పరిధిలోని 7 గ్రామాలకు చెందిన సుమారు 18,000 మంది జనాభాకు ఆధునిక సేవలు అందనున్నాయి. ఈ కేంద్రం గ్రామీణ సాంకేతిక హబ్‌గా పనిచేస్తూ.. డిజిటల్ సలహా సేవలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన, ఆర్థిక–డిజిటల్ సాక్షరతతో పాటు గ్రామీణ యువత, రైతులలో వ్యాపారారంభ (స్టార్టప్) ప్రోత్సాహాన్ని అందించనుంది.

**అందుబాటులోకి వచ్చిన నూతన యంత్రాలు:**

రైతుల ఉత్పత్తి ఖర్చులు తగ్గించి, ఆదాయాన్ని పెంచేందుకు కేంద్రంలో పలు ఆధునిక సాంకేతిక పరికరాలను ప్రదర్శనకు ఉంచారు.

అగ్రి డ్రోన్: ఖచ్చితమైన వ్యవసాయ సేవలు, పురుగుమందుల పిచికారీ కోసం.

**మట్టి పరీక్ష యంత్రం: నేల నాణ్యతను తక్షణమే పరీక్షించే వీలు.**

పోహా ఒ పఫ్డ్ రైస్ తయారీ యంత్రాలు:

స్థానికంగా అటుకులు, మరమరాల తయారీతో ఉపాధి కల్పన.

స్మార్ట్ ఇరిగేషన్ పరికరం: నీటి పొదుపు, సమర్థవంతమైన సాగు నీటి నిర్వహణ కోసం. సహకార సంస్థల పాత్ర కీలకంఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారానే స్థిరమైన వ్యవసాయ వృద్ధి సాధ్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మార్చడంలో సహకార సంస్థల పాత్ర కీలకమని సభలో ప్రసంగించిన ప్రముఖులు పేర్కొన్నారు. బీర్ పూర్ 'రూటాజ్ స్మార్ట్ విలేజ్ సెంటర్' రైతుల ఆదాయాన్ని పెంచే ఒక మోడల్ సెంటర్‌గా అవతరిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానికంగా జరిగిన ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీజీఎం సాయి శ్రీనివాస్, డీడీఎం ఎం. దిలీప్ చంద్ర, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఎల్‌డీఎం రామ్ కుమార్, కేడీసీసీబీ జీఎం శ్రీధర్, బీర్ పూర్ పాక్స్ చైర్మన్ రామచంద్రరావు, సెక్రటరీ తిరుపతి, డైరెక్టర్లు మరియు పరిసర గ్రామాల ప్రగతిశీల రైతులు పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి చర్చలు, పరికరాల ప్రదర్శన అనంతరం కార్యక్రమం ధన్యవాదాలతో ముగిసింది.



# బీజేపీ జగిత్యాల జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ తిరుపతి నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ భోగ శ్రావణి



**రాయికల్, జూన్ 24 (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ తిరుపతి నాయక్ బుధవారం రోజు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ భోగ శ్రావణిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి డాక్టర్ తిరుపతి నాయక్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ బలోపేతానికి ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎస్టీ వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్, పట్టణ అధ్యక్షులు కురు మ మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్, దిశ కమిటీ సభ్యుడు బిక్కు నాయక్, జగిత్యాల పట్టణ నాయకుడు కాసేట్టి తిరుపతి పాల్గొన్నారు.

# రెవెన్యూ నేతల అపూర్వ కలయిక.



**జగిత్యాల, జూన్ 24, (ప్రజా జ్యోతి).** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెవిన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పలు ఏళ్లుగా కృషి చేసిన ట్రెసా నేతలు ఎంతోకాలం తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ట్రెసా కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు మోసం అంజయ్య, సుబేదారి రమేష్, జగిత్యాల డివిజన్ మాజీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ప్రస్తుత జగిత్యాల జిల్లా ట్రెసా అధ్యక్షులు ఎం.డి. వకీల్, పెద్దపల్లి డివిజన్ అధ్యక్షులు పి. విశ్వముఖ చారి, మెట్‌పల్లి టీఎన్జీవో అధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, నాయకులు మల్లేశం, ఎల్లారెడ్డి, రవీంద్ర చారి తదితరులు తమ సహచరుడు, రిటైర్డ్ తహసీల్దార్ చంద్రప్రకాశ్ కుమార్తె వివాహ వేడుకల సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో కలుసుకున్నారు. బుధవారం సుమంగలి గార్డెన్స్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు గత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పాత అనుబంధాలను గుర్తుచేసుకున్నారు. ఎన్నో ఏళ్ల అనంతరం ఇలా ఒకచోట చేరడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ంఈ సమావేశాన్ని మాజీ, ప్రస్తుత రెవిన్యూ ఉద్యోగ నేతలు "అపూర్వ కలయిక"గా అభివర్ణించారు.

# దుబాయ్‌లో మృతి చెందిన వడ్లూరి రాజేందర్ కుటుంబానికి రూ.58,800 ఆర్థిక సాయం

**రాయికల్, జూన్ 24 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం వడ్డెలింగాపూర్ గ్రామానికి చెందిన వడ్లూరి రాజేందర్ ఇటీవల ఉపాధి నిమిత్తం దుబాయ్‌కు వెళ్లగా, అక్కడ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలిచేందుకు పలువురు సామాజిక, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చారు. వడ్లూరి రాజేందర్ కుటుంబాన్ని సందర్శించిన జిడబ్ల్యూఎస్ దుబాయ్ అధ్యక్షులు కిరణ్ కుమార్, ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర నాయకుడు ప్రేమ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు తిరుపతి, బాబు, జీవన్, వడ్డెలింగాపూర్ ఉపసర్పంచ్ భూక్యా శంకర్, భూపతిపూర్ వార్డు సభ్యుడు నాలువల రాము, నాయకులు ఈదుల లక్ష్మణ్, నాగుల రాజేశం, తాట్లవాయి వార్డు సభ్యుడు పాలేపు సురేష్, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు, గ్రామస్థులు, ప్రవాస భారతీయ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు కలిసి కుటుంబానికి రూ.58,800 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# వైద్య శిబిరానికి విశేష స్పందన



**కొనరావుపేట, జూన్.24(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం శివంగలపల్లె గ్రామంలో అశ్వినీ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వివిధ రోగులకు సంబంధించిన సూచనలు అందించారు. రక్తపోటు షుగర్ వంటి సాధారణ పరీక్షలను ఉచితంగా చేసి అవసరమైన మందులను కూడా పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం వైద్య పరీక్షించిన నిర్వాహకులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్, ఉప సర్పంచ్ పుట్ట లావణ్య రామ్ రెడ్డి, రాములు,చంద్రకళ, మోతె రామ్ రెడ్డి, మల్లేశం , వార్డు సభ్యులు గ్రామ ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు

# యువత డ్రగ్స్ బారిన పడొద్దు

## – దుర్శెడ్‌లో యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమం

## – కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం




**కరీంనగర్ క్రైం,జూన్ 24,ప్రజాజ్యోతి:** కరీంనగర్, జూన్ 24: యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్‌లో భాగంగా బుధవారం దుర్శెడ్ జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించి,వాటికి దూరంగా ఉండాలని సూచించారు,అనంతరం విద్యార్థులతో యాంటీ డ్రగ్ ప్రతిజ్ఞ చేయించారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్,ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, కార్పొరేటర్ రవీందర్ ,యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్,ఎస్సై లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహనా కార్యక్రమం




**గొల్లపెల్లి జూన్ 24 ప్రజాజ్యోతి** గొల్లపెల్లి మండలం మల్లన్నపేట జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో యాంటీ నార్కోటిక్స్ ఒ డ్రగ్స్ అవగాహన కార్యక్రమంబుధవారం రోజున గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో విద్యార్థులకు యాంటీ నార్కోటిక్స్ మరియు డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. కృష్ణసాగర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారుఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణా సాగర్ రెడ్డి మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక మానసిక ఆర్థిక మరియు సామాజిక పరంగా తీవ్రమైన నష్టాలు కలుగుతాయని వివరించారు విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టిసారించి మంచి భవిష్యత్తు కోసం చెడు అలవాట్లు మరియు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు అలాగే ఎవరైనా గంజాయి డ్రగ్స్ లేదా ఇతర మాదకద్రవ్యాలను విక్రయించడం కొనుగోలు చేయడం నిల్వ చేయడం లేదా వినియోగించడం గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు ప్రజలందరూ మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖకు సహకరించి సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎస్ఐ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో స్కూల్ టీచర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# డ్రగ్స్ వేట..బాలుర హాస్టళ్లలో సోదాలు

## – త్రీ టౌన్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**కరీంనగర్ క్రైం,జూన్ 24,ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు బుధవారం నగరంలోని బాలుర హాస్టళ్లలో నార్కోటిక్ డిటెక్షన్ డాగ్స్ సహాయంతో త్రీ టౌన్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు త్రీ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తనిఖీల్లో హాస్టళ్ల పరిసరాలు,విద్యార్థుల వినియోగంలో ఉన్న సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించామని.ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం--2026 సందర్భంగా లక్ష్ పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు,మాదక ద్రవ్య వ్యతిరేక ఇతివృత్తాలపై నినాదాలు,పోస్టర్లు,రంగోలికి సంబంధించిన వివిధ అవగాహన పోటీలు నిర్వహించామని పేర్కొన్నారు,మాదకద్రవ్యాల బారిన పడితే విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని,ఆరోగ్యపరంగా,సామాజికంగా తీవ్ర నష్టాలు ఎదురవుతాయని వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం చట్టరీత్యా నేరమని, వాటి రవాణా,విక్రయం,వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని,తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనపై నిత్యం పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా మాదకద్రవ్యాల కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.నగరంలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసు శాఖ తరచూ తనిఖీలు,అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు,పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖిలావనపర్తి పాఠశాలకు సౌండ్ సిస్టమ్,వాటర్ బాటిళ్ల అందజేత



**ధర్మారం,జూన్ 24 (ప్రజా జ్యోతి న్యూస్):**లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ఖిలావనపర్తి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రిని బహుకరించారు. పాఠశాలను సందర్శించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు రూ.15 వేల విలువైన పోర్టబుల్ సౌండ్ సిస్టమ్‌తో పాటు విద్యార్థులకు వాటర్ బాటిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి. రాంకిషన్, కార్యదర్శి ఎం. సత్యనారాయణ, కోశాధికారి కె. మహేందర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు మంచి విలువలు అలవరచుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి ఎం. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రోత్సహించిన వారికి లయన్స్ క్లబ్ తరపున సన్మానం చేసి బహుమతి అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల తరఫున లయన్స్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోతే కనకయ్య,ఉపసర్పంచ్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవా ల యం చైర్మన్ సంతోష్,వార్డు సభ్యులు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,జయ,అర్చన, సుధీర్,సంతోష్ కుమార్,సిద్ధి రాములు,అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేదలకు న్యాయం



తంగళ్ళపల్లి జూన్ 24 (ప్రజా జ్యోతి) తంగళ్ళపల్లి మండల కేంద్రం లో లబ్ధిదారులు బొమ్మేనా పద్మ మల్లేష్ దంపతులు గృహప్రవేశం నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,స్థానిక సర్పంచ్ మోర లక్ష్మి రాజం చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని దానికి నిదర్శనమే ఇందిరమ్మ ఇండ్లు అని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండడమే కాకుండా చేయూతనిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో అభివృద్ధి ఫలాలు అందించడం జరుగుతుంది అని అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్,సర్పంచ్ మోర లక్ష్మీరాజం,ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాపల్లి ఆనందం,వార్డు సభ్యులు రెడ్డి కీర్తన,అడ్డగట్ల స్రవంతి,సద్ద రోజా,గజబింకార్ సంతోష్,జిందశీ సంతోష్,యూత్ అధ్యక్షులుఎగుర్ల ప్రశాంత్,రెడ్డి పరుశురాం,పయ్యావుల శ్రీనివాస్,రమేష్,ప్రవీణ్,అధికారులు సమీర్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గండిలచ్చపేట ఎంపీయూపీఎస్ పాఠశాలలో సరస్వతి పూజ, అక్షరాభ్యాసం కార్యక్రమం



తంగళ్ళపల్లి జూన్ 24(ప్రజా జ్యోతి) తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట ఎంపీయూపీఎస్ పాఠశాలలో ఈరోజు సరస్వతి పూజతో పాటు నూతనంగా పాఠశాలలో చేరిన మొదటి తరగతి విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రోత్సాహంగా మొదటి తరగతి చిన్నారులకు ఉచితంగా నోట్‌బుక్స్, స్లేట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి పౌరులుగా ఎదగాలని అతిథులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ జంగిటి అంజయ్య,ఉప సర్పంచ్ పుట్ట భాను,ప్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ గారు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా,విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించినందుకు తల్లిదండ్రులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## 'సే నో టు డ్రగ్స్' సందేశంతో అవగాహన కార్యక్రమం

**– మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: డీసీపీ రాంరెడ్డి**

ధర్మారం,జూన్ 24 (ప్రజా జ్యోతి న్యూస్): అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మారం ఆదర్శ పాఠశాలలో పెద్దపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి డీసీపీ భుక్యా రాంరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత తమ జీవిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి,డ్రగ్స్, పొగాకు వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యంతో పాటు భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని హెచ్చరించారు. ప్రస్తుతం మాదకద్రవ్యాలు వివిధ రూపాల్లో యువతను ఆకర్షించే ప్రయత్నాలు జరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ప్రభుత్వ హెల్ప్‌లైన్ నంబర్ 1908 లేదా వాట్సాప్ నంబర్ 8712671111




ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ ఈరవేణి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేసే సామాజిక శాపమని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ కే. ప్రవీణ్ కుమార్,ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీర్లవంచ గ్రామంలో వివో భవన నిర్మాణానికి భూమి పూజా



తంగళ్ళపల్లి జూన్ 24(ప్రజా జ్యోతి) తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామం లో అరుణోదయ మహిళా సమాఖ్య భవన నిర్మానానికి ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి పది లక్షలు మంజూరు కాగా నేడు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరల్ల నర్సింగం గౌడ్,స్థానిక సర్పంచ్ వేల్పుల రేణుక రాజు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ గారి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మహిళా సభ్యులు మాట్లాడుతూ భవనశీ కు నిధులు మంజూరు చేయించినందుకు ప్రజా ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు,మాజీ ప్రతినిధులు,ఉపసర్పశీచ్,వార్డు సభ్యులు,మహిళా సమైక్య సభ్యులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఉదారతను చాటుకున్న బి ఆర్ ఎస్ నేత బొల్లి రామ్మోహన్

**– కొమ్మెట ఆమని వివాహానికి రూ.10,000 ఆర్థిక సహాయం**



తంగళ్ళపల్లి జూన్ 24(ప్రజా జ్యోతి) తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామశీలోని నిరుపేద కుటుంబానికి చెందిన కొమ్మెట గౌరవ్వ మల్లయ్య ఆడబిడ్డ కొమ్మెట ఆమని వివాహానికి రూ. 10,000 ఆర్థిక సహాయం అందించి తన ఉదారతను చాటుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ గారు అవసరంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న ఆయన సేవా భావాన్ని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరశురాములు,బీఆర్ఎస్ తంగళ్ళపల్లి పట్టణ అధ్యక్షుడు బండి జగన్,సీనియర్ నాయకులు ఇమ్మనేని అమర్రావు,గుండి మహేష్,జీవన్,అబూ బకర్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పూసాలలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలలో

సుల్తానాబాద్, జూన్ 24: (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పెద్దమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. బోనాల ఉత్సవాలు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. "జై పెద్దమ్మ తల్లి" నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, 13వ వార్డు కౌన్సిలర్ సిద్ధ తిరుపతి, మత్స్య పారిశ్రామిక



సహకార సంఘం అధ్యక్షుడు గుర్రాల మల్లేశం, ఉపాధ్యక్షుడు చొప్పరి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ఉస్తేం రవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్ తో పాటు ముదిరాజ్ సంఘ నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో బోర్ బావి ప్రారంభం



ఎల్లారెడ్డిపేట జూన్ 24 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో నీటి ఎద్దడి దృష్ట్యా ఐదో వార్డు సభ్యుడు కనిమేని ప్రకాష్ ఎంపీ బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే బోరు మోటార్ మంజూరు చేశారు బుధవారం రోజు ప్రభుత్వ పాఠశాల తిమ్మాపూర్ లో గ్రామ సర్పంచ్ అందే సుభాష్ ఉప సర్పంచ్ దేవేందర్ బిజెపి సీనియర్ నాయకులు పట్టూరు రాజేష్ గుప్తా గ్రామ శాఖ అధ్యక్షుడు దండు నవీన్ బోరు ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టు రాజేష్ గుప్తా బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాథమిక పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవం..... గ్రామ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి..... ఎల్లారెడ్డిపేట జూన్ 24 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని గ్రామ సర్పంచి ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాసరెడ్డి ఎంఈఓ కృష్ణ హరి ప్రారంభించారు .పాఠశాల రూముల కొరత కారణంగా ప్రభుత్వము అదనంగా రూములు నిర్మించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పేదల సొంతింటి కల సాకారం: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర జూన్ 24: (ప్రజా జ్యోతి) మండలం చెర్లపల్లి (ఆర్) గ్రామనికి చెందిన పుల్కం కావ్య – తిరుపతి నూతన ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమానికి బుధవారం ముఖ్యఅతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై, లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడం లబ్దిదారులు నూతన గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతిఒక్క పేదకుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు లభిదారులు పుల్కం కావ్య తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కర్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎట్టెపు కనుకయ్య, ఉపసర్పంచ్ నేరళ్ళ అయిలయ్య, కాంగ్రెస్ నాయకులు అట్ల శేఖర్ రెడ్డి, దాది అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఖిలావనపర్తిలో రూ.30 లక్షల సీసీ రోడ్ల పనులకు శ్రీకారం

## – పనులను ప్రారంభించిన సర్పంచ్ కనకయ్య



ధర్మారం,జూన్24 (ప్రజాజ్యోతి న్యూస్):ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్ఆర్ఈజీఎస్) కింద మంజూరైన రూ. 30 లక్షల విలువైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మోతె కనకయ్య బుధవారం ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి, భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోతె కనకయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రవాలను చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పోలుదాసరి సంతోష్, ఉప సర్పంచ్ మోతె కావ్య-వెంకటస్వామి, వార్డు సభ్యులు రేగుల హరీష్, తోడేటి సాగర్, తాళ్లపెల్లి భాస్కర్, పాలగాని వనిత-రాజమల్లు, జెంగిలి గట్టుస్వామి, తొట్ల అనిల్, నాయకులు సాగంటి కొండయ్య పాల్గొన్నారు.

# గొల్లపల్లెలో బొడ్రాయి వేడుకలు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,




శంకరపట్నం జూన్ 24 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో గొల్లపల్లి గ్రామంలో గ్రామ దేవత బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి బొడ్రాయి వద్ద ఉదయం నుంచే భక్తుల రద్దీ కనిపించింది. మహిళలు కొత్త కుండల్లో పాయసం, బోనాలు తెచ్చి దేవతకు నైవేద్యం సమర్పించారు. పూజారులు ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించా రు. మధ్యా హ్నం రసమయి బాలకిషన్ గ్రామానికి చేరుకోగానే గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు సర్పంచ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. రసమయి బాలకిషన్ బొడ్రాయి అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ పల్లె సంస్కృతికి, మన ఆచార సంప్రదాయాలకు బొడ్రాయి జాతరలు ప్రతీక. గ్రామ దేవతలను కొలిస్తేనే పంటలు పండుతాయి, ఊరు బాగుంటుంది. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామ దేవాలయాల అభివృద్ధికి నిధులు ఇచ్చాం. ప్రతి ఊరి సంస్కృతి, భాష, దేవుళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. యువత మన సాంప్రదాయాలను గర్వంగా పాటించాలి అని యువతకు పిలుపునిచ్చారు. రసమయి అన్న రాకతో గ్రామానికి మరింత శోభ వచ్చింది. బొడ్రాయి అమ్మ దయతో మండలంలోని రైతులందరికీ మంచి వర్షాలు కురవాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంట మైపాల్ మాజీ జెడ్పిటిసిలు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి సంజీవరెడ్డి సర్పంచులు ఉపసర్పంచులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# సర్ ను సద్వినియోగం చేసుకోవాలి తహసీల్దార్ మారుతి రెడ్డి

గంభీరావుపేట జూన్ 24 (ప్రజా జ్యోతి)

గంభీరావుపేట మండలంలోని ప్రజలందరూ సర్ ను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మారుతి రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గురువారం నుండి మొదటి వారం లోగా బి ఎల్ వో లు క్షేత్ర స్థాయిలో ఇంటి ఇంటికి వచ్చి నేరుగా ఓటర్ కి ఫామ్స్ పంపినీ చేయడం జరుగుతుంది. కావున ప్రతి కుటుంబంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరి ఫోటో ప్రింట్ తీయించి సిద్ధం ఉంచుకొని బి ఎల్ ఓ మీ ఇంటికి వచ్చినపుడు ఎనిమరేషన్ ఫారం కి అతికించి మరియు అట్టి ఫారం ని నింపి( లేదా బి ఎల్ వో కి వివరాలు ఇచ్చిన కూడా బి ఎల్ ఓ నే మీ ఫారం నింపి)తేదీ 24.07.2026 లోగ మీ బి ఎల్ ఓ ల కి తిరిగి ఇవ్వవలసినదిగా కోరారు. ఇట్టి సర్ ప్రోగ్రాం వలన అర్హులైన ఏ ఒక్కరీ ఓటు తీసివేయబడదు ఇది కేవలం అనహర్వుల ఓట్లు అనగా పెర్మనెంట్ షిఫ్టు, మరణించిన, మరియు డబ్బులు ఉన్నవారు. వారి. ఓట్లు తొలగించడం జరుగుతుందని. అదే విధంగా ఓటర్ ఎలాంటి ప్రూఫ్ జిరాక్స్/ఒరిజినల్ లు కూడా సమర్పించాల్సిన అవసరం లేదు అని అన్నారు.. 01.07.1987 కి ముందు జన్మించిన వారు ఎలక్షన్ కమిషన్ వారు కోరబడిన 11 రకాలు ప్రూఫ్ లలో ఓటర్ యొక్క ఏదైనా ఒక ప్రూఫ్ దీూా కి చూపిస్తే సరిపోతుంది అని,. 01.07.1987 శీ 02.12.2004 మధ్యలో జన్మించిన వారు వారి



ప్రూఫ్ తో పాటు వారి తల్లి తండ్రుల లో ఎవరిదైనా ఒక ప్రూఫ్ చూపించాల్సి ఉంటుంది.. 02.12.2004 తర్వాత జన్మించిన వారు వారి ప్రూఫ్ తో పాటు వారి తల్లి తండ్రుల ప్రూఫ్ కూడా చూపించాల్సి ఉంటుందని ప్రతి ఒక ఓటర్ గమనించగలరు– కుటుంబంలో ఉండే ప్రతి యొక్క ఓటరు యొక్క ఫోటో తప్పనిసరిగా రెడీ గా ఉంచుకోవాలి అని తహసీల్దార్ మారుతి రెడ్డి తెలిపారు.

# సర్ ను సద్వినియోగం చేసుకోవాలి తహసీల్దార్ మారుతి రెడ్డి



**గంభీరావుపేట జూన్ 24 (ప్రజా జ్యోతి)** గంభీరావు పేట మండలంలోని ప్రజలందరూ సర్ ను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మారుతి రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గురువారం నుండి మొదటి వారం లోగా బి ఎల్ వో లు క్షేత్ర స్థాయిలో ఇంటి ఇంటికి వచ్చి నేరుగా ఓటర్ కి ఫామ్స్ పంపినీ చేయడం జరుగుతుంది. కావున ప్రతి కుటుంబంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరి ఫోటో ప్రింట్ తీయించి సిద్దం ఉంచుకొని బి ఎల్ ఓ మీ ఇంటికి వచ్చినపుడు ఎనిమరేషన్ ఫారం కి అతికించి మరియు అట్టి ఫారం ని నింపి( లేదా బి ఎల్ వో కి వివరాలు ఇచ్చిన కూడా బి ఎల్ ఓ నే మీ ఫారం నింపి )తేదీ 24.07.2026 లోగ మీ బి ఎల్ ఓ ల కి తిరిగి ఇవ్వవలసినదిగా కోరారు. ఇట్టి సర్ ప్రోగ్రాం వలన అర్హులైన ఏ ఒక్కరీ ఓటు తీసివేయబడదు ఇది కేవలం అనహర్హుల ఓట్లు అనగా పెర్మనెంట్ షిఫ్టు, మరణించిన, మరియు డబ్బులు ఉన్నవారు. వారి. ఓట్లు తొలగించడం జరుగుతుందని. అదే విధంగా ఓటర్ ఎలాంటి ప్రూఫ్ జిరాక్స్/ఒరిజినల్ లు కూడా సమర్పించాల్సిన అవసరం లేదు అని అన్నారు.. 01.07.1987 కి ముందు జన్మించిన వారు ఎలక్షన్ కమిషన్ వారు కోరబడిన 11 రకాలు ప్రూఫ్ లలో ఓటర్ యొక్క ఏదైనా ఒక ప్రూఫ్ దీూా కి చూపిస్తే సరిపోతుంది అని,. 01.07.1987 శీ 02.12.2004 మధ్యలో జన్మించిన వారు వారి ప్రూఫ్ తో పాటు వారి తల్లి తండ్రుల లో ఎవరిదైనా ఒక ప్రూఫ్ చూపించాల్సి ఉంటుంది.. 02.12.2004 తర్వాత జన్మించిన వారు వారి ప్రూఫ్ తో పాటు వారి తల్లి తండ్రుల ప్రూఫ్ కూడా చూపించాల్సి ఉంటుందని ప్రతి ఒక ఓటర్ గమనించగలరు – కుటుంబంలో ఉండే ప్రతి యొక్క ఓటరు యొక్క ఫోటో తప్పనిసరిగా రెడీ గా ఉంచుకోవాలి అని తహసీల్దార్ మారుతి రెడ్డి తెలిపారు.

# బిజెపి రాజన్న జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా అన్నాడీ జలపతి రెడ్డి



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ 24 (ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులుకిరణ్ నాయక్ బుధవారం బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపిని గమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన ఇద్దరు నాయకులు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి శాలువాతో సన్మానించారు అనంతరం జిల్లా అధ్యక్షులు గోపి కూడా అన్నాడీ జలపతి రెడ్డి,కిరణ్ నాయక్ ను శాలువాలతో సన్మానించి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కిసాన్ మోర్చా మరియు ఎస్టీ మోర్చా కార్యకలాపాలను మరింత విస్తృతంగా నిర్వహించి పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బీజేపీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మోర్చాల నాయకులు, కార్యకర్తలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

## – పార్టీ శ్రేణులు బీఎల్ఏలకు కవ్వంపల్లి పిలుపు

**తిమ్మాపూర్ జూన్ 24 ( ప్రజాజ్యోతి ) :-** తెలంగాణ రాష్ట్రంలో గురువారం నుంచి కేంద్ర ఎన్నిక సంఘం చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, బూత్ స్థాయి ఏజెంట్లకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని, ఈ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) జాబితాను నిశితంగా పరిశీలించి, ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండి ప్రక్రియను పర్యవేక్షించాలని డాక్టర్ కవ్వంపల్లి కోరారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళుతున్నప్పుడు బీఎల్ఏలు తప్ప కుండా వారి వెంట ఉంటూ నిశిత పరిశీలన చేయాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిరంతరం గమనిస్తూ, ఓటర్ల వివరాల సవరణలో ఎలా ంటి లోపాలు ఉన్నా లేదా అనుమానాస్పద అంశాలు కనిపించినా వెంటనే సంబంధిత



అధికారుల దృష్టికి తిసుకెళ్లాలని డాక్టర్ కవ్వంపల్లిసూచించారు. ప్రతి పది పోలింగ్ కేంద్రాలకు ఒక ఇంచార్జీని నియమించి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని,సర్ పై అన్ని గ్రామాల్లో డప్పు చాటింపు వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు.

# బద్దం గంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు



**ధర్మారం, జూన్ 24 (ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం గంగారెడ్డి తల్లి ఇటీవల పరమపదించగా,వారి కుటుంబ సభ్యులను తోటి డైరెక్టర్లు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంపల్లి రాజేశం, కొంగ భూమయ్య,ఆవుల శ్రీనివాస్,అల్వాల రాజేశం, కోల శ్రీనివాస్, ఎనగందుల అశోక్ కుమార్,జనగామ తిరుపతి, కలిసి గంగారెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారికి మనోధైర్యం నింపారు. దివంగత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్కు, పాఠ్యపుస్తకాల పంపిణీ....



**ఎల్లారెడ్డి పేట జూన్ 24( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పేట మండలంలోని అల్మాస్పూర్ గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు బెడ్ సీట్లను గ్రామ సర్పంచి నాగేల్లి వెంకటరెడ్డి ఉప సర్పంచ్ అనిల్ చేశారు. విద్యార్థులు అందరూ అంకితభావంతో క్రమశిక్షణతో ఏకాగ్రతగా చదువుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అజంతా ఉపాధ్యాయినిలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనిని ప్రారంభించిన. మాజీ ఎంపీపీ. సర్పంచ్.



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 24 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. పందిళ్ళ గ్రామంలో గల.రజక వాడలో ఎన్ఆర్ఈజీఎస్ .నిధులతో చేపట్టే.సిసి రోడ్డు పనిని సర్పంచ్ మిట్టపల్లి కొమురయ్య తో కలిసి.మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ .బుధవారం రోజున ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ న వేన సదయ్య . కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీరు. మాజీ ఎంపీటీసీ రావి సదానందం. మాజీ సర్పంచ్ శంకరయ్య గౌడ్ .ఉప సర్పంచ్ దర్మల రవి. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కందుల ఉదయ్. యూత్ అధ్యక్షుడు రమేష్. వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల వెంకయ్య పల్లె లో పోచమ్మ బోనాల జాతర,



శంకరపట్నం జూన్ 24 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో నల్ల వెంకయ్య పల్లె గ్రామంలోని పోచమ్మ దేవాలయంలో తెల్లవారుజాము నుంచే మహిళలు, భక్తులు భక్తి శ్రద్ధలతో గ్రామ దేవత పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. గ్రామ మహిళలు పసుపు, కుంకుమ, చీర, సారె, కొత్త కుండల్లో పాయసం, బోనాలతో ఊరేగింపుగా దేవాలయానికి తరలివచ్చారు. పూజారి మంత్రోచ్చారణలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. గ్రామ పెద్దలు పోచమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించి గ్రామం సుభిక్షంగా ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు నాయకుడు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ పోచమ్మ బోనాలు మన తెలంగాణ సంస్కృతికి, పల్లె ఆచారాలకు గుర్తు. అమ్మ దయతో గ్రామంలో ప్రతి ఇంటా సుఖసంతోషాలు ఉండాలి. రైతులకు మంచి పంటలు పండాలి. గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి ఏటా ఇలాగే ఘనంగా బోనాలు జరుపుకుంటామని, అమ్మ దయతో ఊరు అభివృద్ధి చెందాలని కోరు కున్నారు

## మడేల్లయ్యాదేవుని కృపతో. ప్రజలంతా. సుఖశాంతులతో ఉండాలి. మాజీ ఎంపీపీ. మాజీ జెడ్పిటిసి.



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 24 (ప్రజా జ్యోతి) మడేలయ్యా దేవుడి కృపతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ .మాజీ జెడ్పిటిసి లంక సదయ్య .మండల కేంద్రంలో గల దేవుని గుడిలో బుధవారం రోజున ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బంగారు రమేష్. గాజుల మోహన్. కొత్తూరి లక్ష్మి మొండయ్య. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ .అన్వేష్. రజక కులస్తులు. తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులతో అక్షరాభ్యాసం: సర్పంచ్ బంగారు రమేష్.



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 24 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో. గల ఎస్సి కాలనీ పాఠశాలలో. నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులతో. సర్పంచ్ బంగారు రమేష్ .అక్షర బ్యాసం .కార్యక్రమాన్ని బుధవారం రోజున చేపట్టారు. అనంతరం ప్రభుత్వం అందించిన బుక్స్. దుస్తులను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమం లో.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న. హై స్కూల్ హెచ్ఎం వెంకటేష్. అంగన్వాడీ టీచర్ స్వరూప .వార్డు సభ్యులు అన్వేష్ .ఉపాధ్యాయ బృందం .విద్యార్థులు. తదితరులు. పాల్గొన్నారు.

# “91 లక్షల ధాన్యం కుంభకోణం లో బిఆర్ఎస్ నాయకులు చల్మెడ అనుచరుడి అల్లుడి హస్తం”

**–కుంభకోణంలో ప్రధాన పాత్ర చల్మెడ ప్రధాన అనుచరుడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాడిశెట్టి ఆనందం అల్లుడు మధుకర్**

**–రాజన్న సిరిసిల్ల జిల్లాలో 13 లారీల ధాన్యం కుంభకోణం జరిగితే అందులో 10 లారీలను అమ్మిన బిఆర్ఎస్ నాయకులు ,చల్మెడ లక్ష్మీ నరసింహారావు కు అత్యంత ఆప్తుడు రుద్రంగి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ సీనియర్ లీడర్ మాడిశెట్టి ఆనందం అల్లుడు చేపూరి మధుకర్..**

**–రుద్రంగి మండల బిఆర్ఎస్ నాయకులు, చల్మెడ లక్ష్మీ నరసింహారావు ప్రధాన అనుచరుడు మాజీ సర్పంచ్ మాడిశెట్టి ఆనందం స్వంత అల్లుడు చేపూరి మధుకర్ బ్రోకర్ ద్వారా 10 లారీలలో 5లారీల ధాన్యం సిద్దిపేట పరిధిలో మిగతా 5 ఆంధ్ర ప్రాంతానికి లారీల ధాన్యం అమ్ముకోవడం జరిగింది**

**ధాన్యం కుంభకోణంలో చెల్మెడ పాత్ర కూడా ఉందా బిఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలి**

**కాంగ్రెస్ నాయకుల డిమాండ్**

**వేములవాడ,జూన్,24:ప్రజాజ్యోతి.**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో జరిగిన దాన్యం కుంభకోణంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారిపై జరుగుతున్న అసత్యపు ప్రచారాన్ని ఖండిస్తూ వేములవాడ లో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు

జిల్లాలో ఇటీవల జరిగిన ధాన్యపు కుంభకోణాలలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై చేస్తున్న అసత్యపు ప్రచారాన్ని మానుకోవాలిబిఆర్ఎస్ పార్టీ వారు చేస్తున్న రాజకీయాలు మానుకోవాలిమా నాయకుడు చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకే అసత్యపు ఆరోపణలు చేస్తున్నారు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా పోలీసులకు ఇతర సిబ్బందికి పూర్తిస్థాయిలో స్వేచ్ఛనిచ్చి విచారణ నిష్పక్షపాతంగా జరగాలని సూచించారు

అధికారులు విచారణ జరిపితే మొత్తం జరిగిన 13 లారీల కుంభకోణంలో 10 లారీలను చేపూరి మధుకర్ అనే వ్యక్తి సిద్దిపేట, ఆంధ్రా ప్రాంతానికి అమ్మడం జరిగిందిచేపూరి మధుకర్ వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు చెల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రధాన అనుచరుడు రుద్రంగి మాజీ సర్పంచ్ మాడిశెట్టి ఆనందం స్వంత అల్లుడుగత ఎన్నికల్లో మాడిశెట్టి ఆనందం తానే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లుగా చెల్మెడ లక్ష్మీనరసింహారావు కు మద్దతుగా ప్రచారం నిర్వహించారుఇప్పుడు బిఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలి ఈ ధాన్యం కుంభకోణంలో చల్మెడ హస్తం కూడా ఉందా..??బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్యపు ఆరోపణలు ఇప్పటికైనా మానుకోవాలిగడ్డం స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకున్నా అతని సోదరుడు కాంగ్రెస్ పార్టీ సభ్యులైతే ఆది శ్రీనివాస్ కు ఎలాంటి సంబంధం లేకున్నా వారిని బదన్నశీ చేయాలని చూస్తున్నారుకానీ మా నాయకుడు ఎక్కడ కూడా ఎవరిని ప్రలోభాలకు గురి చేయకుండా విచారణ నిష్పక్షపాతంగా జరగాలని విచారణ జరిపించారుదోషులుగా



తేలిన వారిని జైలుకు పంపించడం జరిగింది మా నాయకుని సోదరుడని మేము ఎక్కడ కూడా వారిని కాపాడే ప్రయత్నం చేయలేదు కదామొత్తం జరిగిన కుంభన కోణంలో ప్రధాన నిందితుడుగా ఉన్న చేపూరి మధుకర్ స్వయంగా చెల్మెడ ప్రధాన అనుచరుడు మాడిశెట్టి ఆనందం అల్లుడు 13 లారీల్లో 10 లారీలను తానే స్వయంగా అమ్మడం జరిగిందిఅందులో 5 లారీలను బ్రోకర్ల ద్వారా సిద్దిపేట ,మరో 5 లారీలను ఆంధ్రాలో అమ్మడం జరిగిందిఈ చేపూరి మధుకర్ స్వయానా “చల్మెడ” ముఖ్య అనుచరుడి అల్లుడుఇప్పుడు ఈ కుంభకోణంలో చెల్మెడ లక్ష్మీనరసింహారావు పాత్ర ఏంటో బిఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలిరాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తప్పు ఎవరు చేసినా వదలకుండా చట్టానికి ఎవరు కూడా అతిథులు కాదని విచారణ జరిపి వారిని చట్టపరంగా శిక్షించడం జరిగిందిమా నాయకుడు ఎక్కడ కూడా అవినీతికి పాల్పడకుండా ప్రజా పాలన కొనసాగిస్తున్నారుప్రతిపక్ష నాయకులకు ఎక్కడ కూడా ఏం దొరకడం లేదని కోతికి కొబ్బరి చిప్ప దొరికిన మాదిరిగా మా నాయకుని పాత్ర కుంభకోణంలో లేకున్నా పదేపదే బదనం చేయాలని చూస్తున్నారు ఈ కుంభకోణంలో ఎవరి పాత్ర ఏందనేది మీ జిల్లా రాష్ట్ర నాయకత్వానికి పూర్తిగా సమాచారం ఉందిఇక్కడ ఉన్న చోట మోటో నాయకులు వారి స్థాయికి మించి మాట్లాడే మాటలను మానుకోవాలిఒక బీసీ నాయకుడు రాజకీయంగా ఎదగడం చూసి ఓర్వలేకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు మా నాయకుడు రాజన్న ఆలయంతోపాటు కళికోట సూరమ్మ చెరువు , మర్రిపెల్లి ప్రాజెక్ట్ , వంటి అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారుమీ పరిపాలన హయలో జరిగిన అభివృద్ధి పనులు ప్రస్తుతం జరగడం పట్ల చూసి ఓర్వలేక ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారుమొక్కల కొనుగోలు కేంద్రం రుద్రంగితోపాటు జిల్లా పరిధిలో ఇల్లంతకుంట మండలంలో కూడా, భీమారం, కథలాపూర్ మేడిపల్లి మండలాల్లో ఏర్పాటు చేయడం జరిగిందిరుద్రంగి ప్రాంతం తో పాటు మానాల పరిధిలో ఎక్కువ మొత్తంలో మొక్కజొన్న దిగుబడి రావడం వలన అక్కడ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది కోనరావుపేట మండలం మలకపేట గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జైలుకు పోకుండానే జైలుకు పోయారని పేపర్లో అసత్యపూ పరోపణ రాయించారుబయట ఉన్న వ్యక్తిని జైలుకు పోయారని పేపర్ లో రాయించడం పట్ల మీ చిత్తశుద్ధి అర్థమవుతుంది. మా నాయకుని పై చేసే అసత్య పరోపణలను ప్రజలు గమనిస్తూ ఉన్నారు. రాబోయే రోజుల్లో వారే తగిన గుణపాఠం తప్పకుండా చెప్తారు.

# రోగులకు సురక్షితమైన చికిత్సను అందిస్తున్న లాపరోస్కోపిక్, రోబోటిక్ శస్త్రచికిత్సలు

**– యశోద హాస్పిటల్స్ సీనియర్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. ప్రసాద్ బాబు**

కరీంనగర్ టౌన్,జూన్ 24 (ప్రజాజ్యోతి ) జీర్ణాశయ వ్యాధుల చికిత్సలో లాపరోస్కోపిక్, రోబోటిక్ శస్త్రచికిత్సలు రోగులకు సురక్షితమైన, ఖచ్చితమైన మరియు వేగవంతమైన చికిత్సను అందిస్తున్నాయని యశోద హాస్పిటల్స్ సీనియర్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. ప్రసాద్ బాబు టి.ఎల్.వి.డి తెలిపారు. కరీంనగర్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆధునిక మినిమల్లి ఇన్వేసివ్ శస్త్రచికిత్సల వల్ల చిన్న కోతలు, తక్కువ నొప్పి, రక్తస్రావం తగ్గడం, త్వరగా కోలుకోవడం, ఆసుపత్రిలో తక్కువ రోజులు ఉండడం వంటి ప్రయోజనాలు కలుగుతున్నాయని వివరించారు. అన్నవాహిక, కడుపు, కాలేయం, క్లోమగ్రంథి, పెద్దపేగు క్యాన్సర్లు, హెర్నియాలు, స్థూలకాయం, గాల్ స్టోన్స్ తదితర జీర్ణాశయ సమస్యల చికిత్సలో ఈ



సాంకేతికతలు విశేష ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. జీర్ణాశయ వ్యాధులను ముందుగానే గుర్తించి నిపుణుల వద్ద చికిత్స పొందితే ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. ఆధునిక సాంకేతికత, మల్టీడిసిప్లినరీ వైద్య సేవలు, సమయానుకూల చికిత్సలతో రోగుల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయని డా. ప్రసాద్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## జూలై 15లోగా కొత్త సర్కిల్ కార్యాలయం ప్రారంభానికి సిద్ధం చేయాలి

**– నిర్మాణ పనులను పరిశీలించిన టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 24 ప్రజా జ్యోతి;** విద్యుత్ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు పెద్దపల్లిలో నిర్మిస్తున్న టీజీఎన్‌పీడీసీఎల్ నూతన సర్కిల్ కార్యాలయ భవనాన్ని జూలై 15లోగా ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యాలయ భవనంలోని వివిధ విభాగాలు, పరిపాలనా బ్లాకులు, సిబ్బంది సౌకర్యాలు, విద్యుత్ మరియు ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటును పరిశీలించారు. నిర్మాణ పనుల ప్రగతిపై సంబంధిత సివిల్ అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి జూలై 15 నాటికి భవనాన్ని ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. నూతన సర్కిల్ కార్యాలయం అందుబాటులోకి రావడం వల్ల పరిపాలనా సామర్థ్యం పెరగడంతో పాటు వినియోగదారులకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించే అవకాశం కలుగుతు ందని పేర్కొన్నారు. టీజీఎన్‌పీడీసీఎల్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఆధునిక కార్యాలయ భవనాల ద్వారా ఉద్యోగులకు మెరుగైన పని వాతావరణం కల్పించడంతో పాటు వినియోగదారులకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడమే లక్ష్యమని సీఎండీ తెలిపారు. ఈ తనిఖీలో ఇంజినీరింగ్, సివిల్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి

.. రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్

...భూ భారతి, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు

...మీ సేవ ధ్రువపత్రాలను 30 రోజుల్లోగా జారీ చేయాలి

..సాదా బైనామా దరఖాస్తులను జూలై 10 నాటికి పరిష్కరించాలి



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్–24 ప్రజా జ్యోతి;**
రెవెన్యూ సంబంధిత దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కొప్పుల వెంకట్ రెడ్డితో కలిసి రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ భారతి, ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. కులం, ఆదాయం, నివాసం తదితర మీ సేవ ధ్రువపత్రాలను తప్పనిసరిగా 30 రోజులలోపు జారీ చేయాలని, ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచరాదని స్పష్టం చేశారు. 60 రోజులకుపైగా పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి జూలై 10వ తేదీలోగా అన్ని అర్హ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేకంగా రెవెన్యూ అధికారులు సిబ్బందితో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాధాబైనామ దరఖాస్తులన్నింటినీ జూలై 5వ తేదీలోగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి, భూ భారతి, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని, పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణతో క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నాణ్యత, పారదర్శకత పాటించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, జిల్లాలోని తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్..

**– అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు**

**– ఎస్సై క్రాంతి కుమార్**

**ఇల్లందకుంట, జూన్24 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామ శివారులో అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. విలాసాగర్ గ్రామానికి చెందిన ఈ ట్రాక్టర్లు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. తనిఖీల్లో భాగంగా వాహనాలను స్వాధీనం చేసుకుని యజమానులపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని



ఆయన హెచ్చరించారు.

## బిఆర్ఎస్,తప్పుడుప్రచారాన్నితీవ్రంగాఖండించిన.మునన్నారుకాపుమండలఅధ్యక్షుడు కచ్చకాయల బాలరాజు



**వేములవాడ, జూన్, 24 :ప్రజాజ్యోతి.** రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం అక్రమ రవాణా అంశంలో ప్రభుత్వ విప్, ఆదిశ్రీనివాస్ పై జరుగుతున్నతప్పు డు ఆరోపణలను ము న్నూర ుకాపు మండల అ ధ్యక్షుడు కచ్చకాయల బాలరాజు తీవ్రంగ ఖండిం చారు .ధాన్యం అక్రమ రవాణా అంశంలో బి ఆర్ స్ నాయకులు చేస్తున్న ఆరోపణలు సరికాదన్నారు కాంగ్రెస్ నాయకులపై బట్ట కాల్చి మీద వేయడం మానుకోవాలి. తప్పు ఎవరు చేసినా చట్టం ముందు శిక్షకు అర్హులే. కానీ రాజకీయ లబ్ధి కోసం నిరాధార ఆరోపణలుచేయ ుడం ,వ్యక్తిగతంగా బద్నాం చేసే ప్రయత్నాలు చేయడం సరికాదు అన్నారు ఇలాంటి అబద్ధపు వార్తలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయ త్నాలను ఖండిస్తున్నాం అన్నారు. ఎస్సీఎస్టీబీసీమై నార్టీలనాయకులు జరా ఆలోచన చేయండి. ఫామ్ హౌస్ కిపరిమితంఅయినా నాయ కుడు వారి అనుచరులు ప్రజలకు ఏమి న్యాయం చేస్తారు. బి ఆర్ ఎస్ నాయకుడు బందువే 10 లారీల ధాన్యం అమ్ముకొన్న ప్రధాన నిందితుడు అది మరిచి పేదలనాయకుడుమీదనిందలువేయడం వారికీ చెల్లింది. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో తప్పుడు ప్రచారం కొనసాగిస్తే, తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు

## కరీంనగర్‌లో ఘనంగా 'స్వనిధి మహోత్సవ్'.



**కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 24(ప్రజా జ్యోతి ):–**
కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతి లో బుధవారం మెప్మా ఆధ్వర్యంలో 'స్వనిధి మహోత్సవ్' కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధి పెంపొందించడమే ధ్యేయంగా స్వయం సహాయక సంఘాలు, మహిళా సమైక్య సభ్యులు, వీధి వ్యాపారులకు ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలు, వ్యాపారాల విస్తరణకు, స్వయం ఉపాధికి బ్యాంకులు అందించే తక్కువ వడ్డీ రుణాలు, రాయితీలు 'పిఎం స్వనిధి' పథకం ద్వారా లభించే ఆర్థిక సహాయాన్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి, తదితర విషయాల పై అవగాహన కల్పించారు. వీది వ్యాపారుల రుణాలు, వ్యాపార అవసరాల నిమిత్తం అందించే క్రెడిట్ కార్డుల సౌకర్యం పై వివరించారు. ?అనంతరం కళాభారతి ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం ఉత్పత్తి వస్తువుల స్టాల్స్, ఫుడ్ స్టాల్స్ ను సందర్శించి పరిశీలించారు. ప్రత్యేక స్టాల్స్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# దయచేసి డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకండి..

**– వర్షాలొస్తే డ్రైనేజీ వ్యవస్థతో ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది..**

**– కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 24 (ప్రజాజ్యోతి) కరీంనగర్ పట్టణ ప్రజలు, ముఖ్యంగా 50వ డివిజన్ (జ్యోతి నగర్) వాసులు, డ్రైనేజీలలో ప్లాస్టిక్ వ్యర్థాలను పడేయడం మానుకోవాలని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాల ను డ్రైనేజీల్లో వేయడం వల్ల పూర్తి గా డ్రైనేజీ వ్యవస్థ స్తంభించిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు రోజుల్లో జ్యోతి నగర్ డ్రైనేజీల నుండి ఇప్పటివరకు 5 ట్రాక్టర్ల చెత్తాచెదారం ను తొలగించడం జరిగిందన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేసే పనులను ముమ్మరం చేసినట్లు కార్పొరేటర్ ప్రవీణ్ రావు తెలిపారు. ఈ క్రమంలో జ్యోతి నగర్, కెమిస్ట్రీ భవన్ రోడ్డు, పరిసర ప్రాంతాల్లోని డ్రైనేజీలను పరిశీలించగా, ప్లాస్టిక్ వ్యర్థాలతో, చెత్తా చెదారంతో నీరు ప్రవహించకుండా పూర్తిగా అడ్డుపడిందనే విషయాన్ని గుర్తించి, ప్రధానంగా డ్రైనేజీల్లో భారీ ఎత్తున పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలోని డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోవడంతో, వర్షాలు కురిసినప్పుడు మురుగునీరు రోడ్ల మీదికి వచ్చే ప్రమాదం ఉందన్నారు.. డ్రైనేజీలలో పేరుకుపోయిన ఈ చెత్త, వ్యర్థాల వల్ల క్రిమి కీటకాలు దోమలు పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని, అపరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. డ్రైనేజీలలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని, అపరిశుభ్రత వల్ల వచ్చే రోగాలు మన కుటుంబాలనే ఇబ్బంది పెడతాయన్నారు. . దయచేసి ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించాలనీ, చెత్తను డ్రైనేజీలలో వేయకుండా, మున్సిపాలిటీ కేటాయించిన స్థలంలో(డస్ట్ బిన్) వేయాలని, చెత్త చెదారం ను ట్రాక్టర్లకు అందించాలని, పరిశుభ్రమైన పరిసరాలు, వాతావరణం కోసం సౌకర్యవంతమైన జీవనానికి డివిజన్ ప్రజలు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కార్పొరేటర్ ప్రవీణ్ రావు కోరారు.

# పుస్తకాల పేరిట దోపిడీ..! ప్రైవేట్ పాఠశాలలు –– బుక్ స్టాల్స్ కుమ్మక్కుపై తల్లిదండ్రుల ఆగ్రహం

ముస్తాబాద్, జూన్ 24 (ప్రజా జ్యోతి): విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన విద్యాసంస్థలు ఇప్పుడు కొందరి వ్యాపార ప్రయోజనాలకు వేదికలుగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ లోపంతో కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఒకే బుక్ స్టాల్‌కు పుస్తకాల విక్రయ హక్కులు అప్పగిస్తున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారం ఎదుర్కొంటున్నాయి. మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే పుస్తకాలను పాఠశాలలు సూచించిన ఒకే బుక్ స్టాల్‌లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర దుకాణాల్లో పుస్తకాలు అందుబాటులో ఉన్నప్పటికీ, నిర్దేశించిన చోటే కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకువస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కొన్ని బుక్ స్టాల్స్ యాజమాన్యాలు పుస్తకాలతో పాటు ఇతర విద్యా సామగ్రిపై కూడా ఇష్టానుసారంగా ధరలు నిర్ణయిస్తున్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో విద్యా సంవత్సరం ప్రారంభంలోనే కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. ఈ అంశంపై మండల విద్యాశాఖ అధికారిని (ఎంఈఓ) సంప్రదించగా, రాతపూర్వక ఫిర్యాదులు అందితేనే విచారణ చేపట్టి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపినట్లు సమాచారం. దీంతో ముందస్తు తనిఖీలు, పర్యవేక్షణ ఎందుకు చేపట్టడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి ఎ.పాఠశాలలు, బుక్ స్టాల్స్ మధ్య ఏవైనా ఒప్పందాలు ఉన్నాయా? పుస్తకాల ధరలపై నియంత్రణ ఎందుకు లేదు? తల్లిదండ్రులపై పడుతున్న అదనపు భారం ఎప్పుడు తగ్గుతుంది? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. విద్య అందరికీ అందుబాటులో ఉండాలంటే ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి ప్రైవేట్ పాఠశాలలు––బుక్ స్టాల్స్ వ్యవహారాలపై సమగ్ర విచారణ చేపట్టాలని, పుస్తకాల ధరల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అంగన్వాడి పిల్లలతో అక్షరభ్యాసం. సర్పంచ్ పోచా లశైలజ. సదానందం.



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 24 (ప్రజా జ్యోతి) కాల్వశ్రీరాంపూర్ మండలంలోని. మీర్జంపేట్ గ్రామంలో గల .అంగన్వాడి కేంద్రంలో గల విద్యార్థులతో అక్షర వ్యాసం కార్యక్రమాన్ని సర్పంచ్ పోచాల శైలజ సదానందం బుధవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. హై స్కూల్ హెడ్మాస్టర్ మాధవి. అంగన్వాడి వర్కర్లు. విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐలో కొలువు సాధించిన గొల్లపల్లి యువకుడు



గొల్లపెల్లి జూన్ 24 ప్రజాజ్యోతి గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఒరగంటి కొమురయ్య లక్ష్మి దంపతుల కుమారుడు ఒరగంటి కుమార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో జూనియర్ అసోసియేట్గా ఎంపికై సత్తా చాటారు కఠోర శ్రమ పట్టుదలతో ప్రిపేర్ అయిన ఒరగంటి కుమార్ లక్షల మంది పోటీపడే ఎస్ బి ఐ క్లర్క్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు ఇటీవల విడుదలైన తుది ఫలితాల్లో ఆయన ఎంపికయ్యారు గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన నాకు ఇది గొప్ప అవకాశం నాన్న కొమురయ్య అమ్మ లక్ష్మి ఆశీర్వాదం ప్రోత్సాహంతో ఈ విజయం సాధించాను అని అన్నారు యువత కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించాలనుకున్నాను అని ఒరగంటి కుమార్ తెలిపారు త్వరలో హైదరాబాద్ రీజియన్ లో బాధ్యతలు స్వీకరించనున్నారు ఒరగంటి కుమార్ విజయం పట్ల తల్లిదండ్రులు గొల్లపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి : గోదావరిఖని ఏసీపీ మడత రమేష్




మంథని, జూన్ 24 (ప్రజాజ్యోతి): ఈనెల 26 వరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా, జూన్ 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం మంథని రిషిత ఫంక్షన్ హాల్‌లో మంథని సీఐ బుద్దె స్వామి, ఎస్సై మల్లయ్య ఆధ్వర్యంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ గురుకులం, కాకతీయ హైస్కూల్, అలోక్ హైస్కూల్, మేరీ మీడియా ట్రిక్స్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గతంలో గంజాయి వంటి మత్తు పదార్థాల గురించి చాలా మందికి అవగాహన కూడా ఉండేది కాదని, ముఖ్యంగా 30 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల తల్లిదండ్రులను, పెద్దలను అడిగితే వారి జీవితంలో గంజాయిని చూసిన సందర్భాలు కూడా చాలా అరుదుగా ఉండేవని అన్నారు. కాలక్రమేణా ఇతర ప్రాంతాల నుంచి ఈ మత్తు పదార్థాలు రాష్ట్రాలకు, జిల్లాలకు, గ్రామాలకు విస్తరించాయని పేర్కొన్నారు. ఒకసారి గ్రామాల్లోకి ప్రవేశించిన తర్వాత అవి కుటుంబాల వరకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలు యువత శారీరక, మానసిక సామర్థ్యాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని, వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉందని తెలిపార కు ప్రభావితమవకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో వివిధ వృత్తులు చేస్తున్న యువకుల్లో కూడా ధూమపానం, మద్యం, గంజాయి వంటి అలవాట్లు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. సమాజంలో ఇటువంటి చెడు అలవాట్లు క్రమంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఎక్కువగా ఈ మత్తు పదార్థాల బారిన పడే అవకాశం ఉన్నందున వారికి అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం, విక్రయం లేదా సరఫరాకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినా నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు.